మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

# విద్యకు ప్రాధాన్యం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 19 ప్రభాతవార్త:** గత పది సంవత్సరాల కంటే కూడా తెలంగాణ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పిఆర్టీయు టిఎస్ సర్వసభ్య సమావేశం స్థానిక ఓం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారని, వారికి ప్రోత్సహం ఇవ్వాలన్నారు. గత పది సంవత్సరాల కంటే కూడా ఇప్పుడు క్షేత్రస్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మెరుగైందన్నారు. కొత్త కొత్త టెక్నాలజీలను వాడి విద్యార్థుల కు అర్థమైయ్యే పద్ధతిలో పాఠ్యాంశాలు బోధిస్తున్నారని. విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత మామీద మీమీద ఉందన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 30 ప్రభుత్వ పాఠశాలల్లో శతశాతం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన చెప్పారు. మొన్న మహబూబ్‌నగర్‌లోని మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి బోధనోపకరణ మేళా కార్యక్రమానికి పోవడం జరిగింద ని, అక్కడ ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ బోధనోపకరణాలు చూశామని, చాలా బాగున్నాయని ఆయన కితాబిచ్చారు. కాబట్టి తనకు వాటిని ఇస్తే రెండు మూడు నెలలో తయారు చేయించి ఇచ్చే బాధ్యత తనదేనని ఆయన చెప్పారు. మన ఆలోచనల్లో ఇప్పుడిప్పుడే మార్పు వస్తుంది అని ఆయన చెప్పారు. ప్రస్తుతం కఠినమైన పాఠ్యాంశాలను పిల్లలకు అర్థం చేయించుటకు వినూత్నమైన పద్దతులను ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు తనవంతుగా కృషి చేస్తున్నానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జి మధన్ మోహన్ యాదవ్, వి.బుచ్చారెడ్డి, జి.సుధాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, గట్టు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# ఇళ్ల లబ్ధిదారులు త్వరగా తమ ఇండ్లలోకి వెళ్లాలి

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల టౌన్ అక్టోబర్ 19, ప్రభాతవార్త:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిపొందిన లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్ల గృహప్రవేశం చేసి త్వరగా ఇళ్లలోకి వెళ్లాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని పరుమాల శివారు నందు గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పరిశీంచారు. ఇప్పటికే గృహప్రవేశం చేసిన ప్రజలతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రెండు, మూడు రోజుల్లో నీటి సమస్యను పరిష్కారిస్తామని, అలాగే ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ఇప్పటికే వరకు నీటి సమస్య విద్యుత్ సమస్యను పరిష్కరించడం జరిగింది లబ్ధిదారులు చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా త్వరగా నాలుగు రోజుల పూర్తి చేసి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ , మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు అజయ్ చంద్రశేఖర్, ధర్మ నాయుడు, బాలాజీ, మొయినుద్దీన్ పరశురాముడు, షాషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ అక్టోబరు 19 ప్రభాతవార్త :** జిల్లా ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ చీకటి నుంచి వెలుగులోకి చెడుపైన మంచి దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు.

# చీకటి వెలుగుల రంగేళి..

# దీపావళి



- వాణిజ్య,వ్యాపారుల ధనలక్ష్మి పూజలు
- ఇంటింటా లక్ష్మీపూజల్లో గృహిణుల నిమగ్నం
- బాణాసంచాల మోత.. తారా జువ్వల ఎగిసిపాట్లు
- కాకరవత్తుల వెలుగుల జిలుగులు
- ఇళ్ల ముంగిట్లో జివ్వుమనిపించే చిచ్చుబుడ్లు
- నరకుని పీడను వదిలించిన రోజు
- చిరుదివ్వెల దీపాలతో ఆనందాల హేల

**భూత్పూర్,అక్టోబర్ 19,ప్రభాతవార్త :** దీపావళి అంటేనే దీపాల వరుస.చిరుదివ్వెల దీపావళి ఇంటింటా ఆనందాల హేలను కల్గిస్తుంది.ఇంటి ముంగిట చిరుదివ్వెలతో ఇళ్లంతా పిల్లలు, పెద్దలు,యువతీ యువకులు సందడి చేసే పండుగే దీపావళి.బాణా సంచల మోతలు, కాకరవత్తుల వెలుగుల జిలుగులు,మిరుమిట్లుగొలిపే తారాజువ్వల ఎగిసిపాట్లు వెరసి దీపావళి పండుగకు నిదర్శనాలు.దీపావళి పండుగ ప్రతీ ఏటా ఆశ్వీ యుజ కృష్ణపక్ష శుద్ధ చతుర్థశి మరుసటి రోజున జరుపుతారు. దీపావళి పండుగంటే పిల్లల పండుగ.దీపావళి రోజున పిల్లలు పెందలకడనే లేచి తలంటు స్నానాలాచరించి కొత్తదుస్తులు ధరించి టపాసుల కొనుగోలుకు తమ పెద్దలను టపాసుల దుకాణాలకు తీసుకెళ్లి తమకు కావాల్సిన టపాసులు కొనుగోలు చేస్తారు.చీకటి పడగానే టపాసుల మోతతో కేరింతలతో దీపావళిని ఆనందాల నడుమ జరుపుతారు.దీపావళి పండుగకు పౌరాణిక ఇతిహాసాలెన్నో ఉన్నాయి.పూర్వం కామాఖ్యనగరాన్ని పాలించే నరకాసురుడనే రాక్షసుడు ఘోర తపస్సు చేసి బ్రహ్మచే గంధర్వ,యక్ష,కిన్నెర,దేవతలచే చావులేకుండా వరం పొందాడట. అయితే బ్రహ్మ అతడి తపస్సుకు మెచ్చి నీ చావు నీ తల్లిచేతనే ఉంటుంద ని చెబుతాడట.అంతకు ముందు యుగంలో విష్ణుద్వేషి అయిన హిరణ్యాక్షుడను రాక్షసుడు భూమిని చాపగా చుట్టి భూమిని సముద్రగర్భంలో దాస్తాడట. హిరణ్యాక్షుని చెర నుంచి విడిపించమని భూదేవి శ్రీమహావిష్ణువుని వేడుకుందట.అప్పుడు శ్రీమహావిష్ణువు వరాహావతారాన్ని ఎత్తి వహారూపాన్ని ధరించి హిరణ్యాక్షుని వధించి భూదేవిని కాపాడతాడట.వరాహావతారంలో ఉన్న శ్రీమహావిష్ణువును భూదేవి వరిస్తుందట.భూదేవే ద్వాపరయుగంలో సత్యభామగా అవతరించి రాక్షసుడైన నరకునికి జన్మనిస్తుందట.నరకుడు వరగర్వంతో దేవతలి హింసిస్తూ, పీడిస్తుండేవాడట.నరకుని బారి నుండి తమకు కాపాడాలని దేవతలు,యక్ష, కిన్నెర,గంధర్వులు భగవానుడైన శ్రీకృష్ణునితో వేడుకోగా,కరుణిం చిన శ్రీకృష్ణుడు నరకుని సంహరించేందుకు యుద్ధానికి సిద్ధం కాగా,పక్కనే ఉన్న శ్రీకృష్ణుడి ముద్దులభామ సత్యభామ తాను కూడా యుద్ధా నికి వస్తానని శ్రీకృష్ణుని వేడుకుంటుందట.కృష్ణుడు కాదనలేక సత్యభామను తనతో పాటు యుద్ధానికి వచ్చేందుకు సమ్మతిస్తాడట. నరకుడు తన వరగర్వం తో భగవంతుడైన శ్రీకృష్ణునిపై ఆయుధాలను ప్రయోగిస్తాడట.నరకుని చావు తన తల్లియైన సత్యభామ చేతిలో జరగాలని భావించి కాస్త కినుక వహిస్తాడట.అప్పుడు సత్యభామ చేత విల్లందుకుని కుమారుడని తెలియక నరకుని వధిస్తుందట.అప్పుడు ఆశ్వీయుజ కృష్ణపక్ష చతుర్థశి రోజు మధ్యరాత్రి నరక వధ జరిగింది కాబట్టి నాటి చతుర్థశిని నరకచతుర్థశని పిలుస్తూవస్తున్నారు.నరకుని సంహరించిన సంతోషంలో శ్రీకృష్ణసత్యలు వస్తున్నారని తెలిసి ద్వారకా నగరవాసులు సత్యభామ నరక పీడను వదిలించిందని భూలోకవాసులు ఆనందో త్సవాలతో దీపాల్ని వెలిగించి తమ సంతోషాల్ని వ్యక్తం చేశారు.ఇంటింటా చిరుదివ్వెలు వెలిగించి దీపాల పండుగ నిర్వహించారు. మరుసటి రోజు దీపావళి పండుగ,లక్ష్మిపూజలు నిర్వహించి స్వీట్లు పంచిపెడుతూ సంబురాలు నిర్వహించారు.ఈ దీపావళి పండుగ వర్తక వ్యాపారులకు పెద్ద పండుగని చెప్పాలి.వీరు దీపావళి నుంచి కొత్త ఖాతా పుస్తకాలను ఆరంభిస్తూ ధనలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.దీపావళి ప్రతి ఇంటా జిలుగు వెలుగుల దీపావళిగా ప్రతి ఒక్కరూ ఎంతో సంబురంగా జరిపే మురిపించే ముచ్చటైన పండగని చెప్పవచ్చు.

# బుక్కెడు బువ్వ కోసం

## ఎంత కష్టానికైనా వెనకాడని మహిళలు




ఆటోలలో ప్రయాణిస్తున్న మహిళలు

**పెబ్బేరు,అక్టోబరు19 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజు ఉదయం బొలెరో, ఆ టోలలో బయలుదేరి సాయంత్రం వరకు కూలి పని చేసి తిరిగి అదే వాహనాలలో మహిళలు ప్రయాణిస్తున్నారు.వాహనంలో మహిళ కూలీలు నిలబడి, వెనకాల వేలాడుతూ ఎప్పుడు ఏమైతదో తెలియని పరిస్థితిలో వాహనం నిండా ఎక్కి మహిళలు ప్రయాణిస్తున్నారు. మహిళ కార్మికులు సొంత గ్రామాల నుంచి అలంపూర్ వరకు కూలి పని కోసం రోజు కూలి 300 నుంచి 400 వరకు ఇచ్చే కూలి కోసం మహిళలు కష్టపడుతున్నారు. కానీ వీరికి వెళ్లడానికి సరైన వెహికల్స్ లేక ట్రాన్స్‌పోర్ట్ అధికారులు పట్టించుకోక ఇలా ప్రయాణం చేయవలసి వస్తుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కానీ నేషనల్ హైవే రోడ్డు పై నిత్యం రోజు ఇలానే వెహికిల్స్ పోతున్న ట్రాన్స్పోర్ట్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుందని ఏదైనా జరగరాని సంఘటన జరిగిన తర్వాత బాధపడాల్సి వస్తుందని ఇప్పటికైనా అధికారులు మేలుకొని ఇలా నిండగా వెళ్లే వెహికల్స్ ను అడ్డుకోవాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.



కౌంటర్ ఫైల్ అందుకుంటున్న టెండర్‌దారుడు

# టెండర్ల తేదీ పొడిగింపు

## ఈనెల 23 వరకు మద్యం లైసెన్స్ టెండర్లకు అవకాశం

## ఈ నెల 26న డ్రా బీసీ బంద్ నేపథ్యంలో సర్కారం నిర్ణయం

**మహబూబ్‌నగర్ బ్యూరో జడ్చర్ల, అక్టోబరు 19 ప్రభాతవార్త:** మద్యం లైసెన్సు లకు సంబంధించి టెండర్లకు శనివారంతో గడువు ముగిసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలో టెండర్లకు తుది గడువు కూడా శనివారమే కావడం, బ్యాంకులను సైతం బీసీ సంఘాల నేతలు బందు చేయడంతో టెండర్ దారులు ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో టెండర్లు ఆశించిన మేరకు దాఖలు కాలేదని గడువును పెంచుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.

**నేడు సెలవు..**

రాష్ట్ర బంద్ నేపథ్యంలో సర్కారు ఈనెల 23 వరకు గడువును పొడిగించిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం సెలవు దినం, సోమవారం దీపావళి పండుగ సందర్భంగా రెండు రోజులు దరఖాస్తులు స్వీకరించడం జరగదని డిపిఈవో సుధాకర్ తెలిపారు. మంగళ, బుధ , గురువారం మూడు రోజులు దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి దాకా..మద్యం సెంటర్లకు శనివారం తొడిగడు ఉండడంతో అర్ధరాత్రి దాకా టెండర్ల ప్రక్రియ కొనసాగింది. మహబూబ్‌నగర్ డివిజన్ పరిధిలోని మహబూబ్‌నగర్ నారాయణపేట జిల్లాలకు సంబంధించి 2360 టెండర్లు దాఖలు అయినట్లు డిపిఈవో సుధాకర్ తెలిపారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి



**బాలానగర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులో ఆదివారం ఉదయం జరిగింది. వివరాల్లోకి వెళితే నవాబుపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన గోవిందు వెంకటయ్య (45) షాద్ నగర్ పట్టణంలోని నాగులపల్లి చౌరస్తాలో టిఫిన్ సెంటర్ పెట్టుకుని జీవిస్తున్నారు. వెంకటయ్య తాగుడుకు బానిస అయ్యాడు. భార్య డబ్బులు ఇవ్వడంలేదని మనస్థాపంతో కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్టేషన్ మాస్టారు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపారు.

# విజయానికి ప్రతీక దీపావళి

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి



**మహబూబ్‌నగర్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** అజ్ఞాన చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే దీపావళి అందరికి శుభం చేకూర్చాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకట్లను చెరిపేసే ఈ పండుగ ప్రజల జీవితంలో కొత్త వెలుగులు తేవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరుకున్నారు.

# పాలమూరు గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తాం

## చిట్టచివరి వ్యక్తికి కేంద్ర ప్రభుత్వ ఫలాలు

## మోదీ పాలనలో ప్రపంచ గుర్తింపు

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న గువ్వల బాలరాజ్

**బిజినేపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దేశ ఖ్యాతి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా మోది పరిపాలన కొనసాగిస్తున్నారు అని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర ప్రతినిధులు దిలీప్ విశ్వకర్మ, సోలంకి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుగుల నాగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బీజేపీ పార్టీలో చేరారు. ముఖ్య అతిథిగా హాజరైన బాలరాజ్ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 అసెంబ్లీ రెండు పార్లమెంటు స్థానాలను బిజెపి కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగిరేలా యువతను సమయత్వం చేస్తామన్నారు. తాను నాయకుడిగా కాకుండా భరతమాత బిడ్డగా కాషాయ సైనికుడిలా అందరినీ కలుపుకొని తన భవిష్యత్ ప్రణాళిక ఉండబోతుందన్నారు.బిజెపి కండువా కప్పుకోవాలంటే గుండె నిండా దేశభక్తి దైవభక్తి ఉండాలని, దేశం కోసం ధర్మం కోసం పనిచేసే యువత తలచుకుంటే సాధించలేనిది ఏది లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో మచ్చలేని నాయకుడిగా పనిచేసి నల్లమలలో తెలంగాణ జెండా ఎగరవేశానని భవిష్యత్తులో అసెంబ్లీపై కాషాయ జెండా ఎగిరే విధంగా పనిచేస్తానన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ఉప్పెన పుట్టించి సముద్ర కెరటంలా గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి అన్నారు. బీహార్ ఎన్నికల్లో బిజెపి విజయ డంకా మోగించనుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో సైతం ట్రిబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందన్నారు. పార్లమెంటు అసెంబ్లీ తో పాటు గ్రామ పరిపాలనలోనూ బిజెపి ఉంటేనే చిట్ట చివరి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందుతాయన్నారు. మహిళలు రైతులు యువత గురించి ఆలోచించే పార్టీ బిజెపి అని చెప్పారు. నాడు రెండు ఎంపీ స్థానాలు ఉన్న బిజెపి నేడు హ్యాట్రిక్ కొట్టి మోదీ పరిపాలనలో మరో హ్యాట్రిక్ కొట్టడానికి ఈ దేశ ప్రజల మద్దతు చూరగొందన్నారు. కల్లబొల్లి మాటలతో ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడని , ప్రజల ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రతిపక్ష పార్టీ ఆలోచించే సత్తువ కోల్పోయిందని, పోరాటపాటిమలేని నాయకత్వంతో కొట్టుమిట్టాడుతుందని విమర్శించారు. ప్రజలను గెలిపించే విధంగా పోరాటపటిమతో యువత పనిచేయాలని స్ఫూర్తిగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జాజాల అంజి, ఓబీసీ అధ్యక్షుడు దాసర్ల తిరుపతయ్య గారు, సంతోష్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు భూషయ్య , సుధాకర్ రెడ్డి ,నారాయణ చారి, దోమ తిరుపతిరెడ్డి , జాకీర్ హుస్సేన్, మల్లెకేడి లక్ష్మణ్, తిరుపతి ,జిల్లా కార్యదర్శి చంద్రకళ, ఇండ్ల మహేష్, శేఖర్, మనోహర్, పవన్, కృష్ణ, నరసింహ, పాల్గొన్నారు.



## సురక్షిత దీపావళి కోసం

## జిల్లా పోలీస్ మార్గదర్శకాలు ఎస్పీ డా. వినీత్




**నారాయణ పేట, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో దీపావళి పండుగను సురక్షితంగా ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా. వినీత్ ప్రజలకు పిలుపునిచ్చారు. అగ్నిప్రమాదాలు, గాయాలు, శబ్ద కాలుష్యాలను నివారించేందుకు భద్రతా సూచనలు జారీ చేశారు. పటాకులు లైసెన్స్ పొందిన విక్రేతల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని బహిరంగ ప్రదేశాల్లోనే కాల్చాలని తెలిపారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో ఉండాలని సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఇళ్లలో లేదా మూసివేసిన ప్రదేశాల్లో పటాకులు పేల్చరాదని నీరు లేదా ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. దీపాలు వెలిగేటప్పుడు మండని ఉపరితలాలపై ఉంచి కర్టెన్లకు లేదా విద్యుత్ వైర్లకు దూరంగా ఉంచాలని సూచించారు. శబ్ద పరిమితులు పాటించి ఆసుపత్రులు పాఠశాలల సమీపంలో పటాకులు పేల్చరాదని అన్నారు పర్యావరణ రహిత గ్రీన్ క్రాకర్ల వాడకాన్ని ప్రోత్సహించారు. అత్యవసర సమయాల్లో పోలీస్ కంట్రోల్ రూమ్ 100 ఫైర్ కంట్రోల్ రూమ్ 101 ఈ ఆర్‌ఎస్‌ఎస్ 112నంబర్లకు సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం జాగ్రత్తగా జరుపుకుంటే ఆనందమయమైన దీపావళి అవుతుంది అని ఎస్పీ డా. వినీత్ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలందరికీ సురక్షితమైన ఆనందభరితమైన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను

## పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**ఆత్మకూర్ అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపూ ర్ మరియు జూరాల గ్రామాల్లో బిజెపి కార్యకర్తల బంధువులు మరణించిన విషయాన్ని తెలుసుకొని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాలపురం రా ము ఆదివారం రోజు మృతుల కుటుం బాలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్య కర్తల మనోభావాలు దెబ్బ తినకుండా ఎప్పటికప్పుడు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు బిజెపి పార్టీ నిరంతరం శ్రమిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకునేందుకు మక్తల్ నియోజకవర్గం లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి కార్యకర్తలకు భరోసా కల్పిస్తామని ఆయన అన్నారు. ఆయన వెంబడి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ సేవాకు పునరాంకితం అవుదాం

**వడ్డేపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** వడ్డేపల్లి మండలం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్‌లో శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి ప్రారంభం అయి ఆరు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరధి లో ఉన్న ఏలాంటి ఆదరణ లేని 30 మంది అభాగ్యులకు అల్పహారం అందించారు. అలాగే మెయిన్ రోడ్ లో ఉన్న పలు దుకాణ దారులకు ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. బట్ట సంచులను వాడాలని వారిని కోరి, పలు బట్ట సంచులు వారికి అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతు" ఊరికి ఉప్పు అంతా ఉపకారం చేయడానికి, సేవా సమితి ఏర్పాటు అయిందని, ఊరి కి మరింత సేవా అందించ డానికి కృషి చేస్తామని, సేవా సమితి కార్యక్రమాలకు సహకరిస్తున్న అందరికి ధన్యవాదములు తెలిపారు. పలువురు స్థానికులు ఈ సందర్భంగా ఆరు సంవత్సరాలుగా ఊరికి సేవలు అందిస్తున్న సేవా సమితి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అస్లాం షరీఫ్, నాగరాజు, ఆటో ఖలీల్, మురళీ, డిష్ గౌస్, హరి, మాలిక్, రామాపురం రామక్రిష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుదర్శన మహాయజ్ఞం

**మద్దూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త :** మద్దూరు మండలం మోమీనాపూర్ గ్రామంలో విశ్వశాంతి రక్షణ మరో ఆధునిక శ్రేయస్సు కోసం నిర్వహించే ఒక శక్తివంతమైన సుదర్శన మహాయజ్ఞం లో ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ గూళ్ళ నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద పండితులు మాట్లాడుతూ సుదర్శన యజ్ఞం ప్రముఖత వివరిస్తూ ఆధ్యాత్మిక శ్రేయస్సుతో ముడిపడి ఉందన్నారు. యజ్ఞంలో సుదర్శన చక్రం ప్రాముఖ్యత వివరిస్తూ జ్ఞానం ఆరోగ్యం ఆధ్యాత్మిక శ్రేయస్సుతో ముడిపడి ఉందన్నారు. ఈ యజ్ఞం మనసును ప్రశాంతంగా ఉంచి,ఏకగ్రత జ్ఞాపకశక్తిని పెంచుతుందని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతులై, జ్ఞానవంతులై మంచి జీవితాన్ని గడపాలని ఆయన ప్రార్థించారు. ఈ యజ్ఞంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, రేణువట్ల విజయ్ గౌడ్, అశోక్ గౌడ్, అనిల్ నాయక్, రఘు యాదవ్, విజయ్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో బ్రిడ్జి మరమ్మతులు

**శ్రీరంగాపూర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి ఇనుప రాడ్స్ పైకి తేలుకొని, గుంతలతో వాహనదారులకు చాలా ప్రమాదకరంగా మారింది. దీనిని గమనించిన శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన సూర్యవంశ సురేష్ అనే యువకుడు స్పందించి తన సొంత డబ్బులతో బ్రిడ్జిని మరమ్మతులు చేయించడం జరిగింది. శ్రీరంగాపూర్ గ్రామస్తులు ప్రయాణికులు వాహనదారులు సురేష్ ను అభినందించడం జరిగింది. చాలామంది యువకులు సురేష్ ను ఆదర్శంగా తీసుకొని తమ గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా సురేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరడం జరిగింది.



## పాముకాటుతో గొర్రెల కాపరి మృతి

**మహబూబ్‌నగర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :**మండలపరిధిలోని కూచూరులో ఆదివారం తీవ్రవిషాదం నెలకొంది.ఒకే వాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు వేరు వేరు సంఘటనల్లో మృతి చెందారు. మృతుల్లో ఒకరు గొర్రెల కాపరి కురువ గంజికుంట మల్లయ్య మరొకరు గ్రామ సర్పంచ్ పదవి కోసం గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన గ్రామానికి చెందిన బుయ్యని పద్మమ్మ (70) అస్వస్థత కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందగా, గొర్రెల కాపరి గంజికుంట చిన్న మల్లయ్య (55) గొర్రెలకు కాపలా గా వెళ్లి పాము కాటుకు గురై శనివారం మృతి చెందాడు. మృతులు ఇరువురు ఒకే వాడకు చెందిన వారు కావడం వల్ల ఆ వాడలో తీవ్ర విషాదం నెలకొంది. వారి మృతి పట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.




## డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరుపై క్షీరాభిషేకం

**ధన్వాడ, అక్టోబరు19 ప్రభాతవార్త :**ధన్వాడ మండల కేంద్రానికి ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం 6 కోట్ల పదిలక్షలు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చిత్రపటాలకు ఆదివారం క్షీరాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, చిట్టెం మాధవరెడ్డి, ఉంగరాల వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి దామోదర్ రెడ్డి, ధన్వాడ మండల అధ్యక్షులు కావలి నరహరి, రాజేంద్రరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మండల నాయకులు ఉగ్గురాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం

## ఇంటింటా మాజీ ఎమ్మెల్యే ప్రచారం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలోని 102, 103 బూత్‌లలోని వినాయక నగర్, వాచ్ఎఫ్ నగర్ ఫేస్ 2లలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం నారాయణపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి తో బాటు పలువురు నియోజకవర్గ కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అప్పట్లో బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు చేసిన సేవలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. ఆయన వెంట జూబ్లీహిల్స్, పేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# సీనియర్ సిటిజన్ సంక్షేమానికి కృషి

### సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 19 ప్రభాతవార్త:** సమాజానికి మీ అనుభవం ఎంతో అవసరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సీనియర్ సిటిజన్స్‌ను ఉద్దేశించి అన్నారు. రూ. 10 లక్షల జనరల్ ఫండ్ ఉపయోగించి నగరంలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం తాను పనిచేస్తానని, ఆయన స్పష్టం చేశారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరంలో 10 వేల మంది మెంబర్ షిప్‌లను టార్గెట్‌గా చేసుకుని పూర్తి చేస్తే కోటి రూపాయలు ఫండ్ ఫోరంకు అందజేస్తానని హామీ ఇచ్చారు. మీ చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్ళితే 2025 శాతం రాయితీ ఇచ్చే విధంగా ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలతో మాట్లాడి ఒప్పిస్తానని ఆయన చెప్పారు. సీనియర్ సిటిజన్స్ కోసం ఒక అధునాతన గ్రంథాలయాన్ని త్వరలో ఏర్పాటు చేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజానికి ఉపయోగపడే వారిని, నీతిమంతులనే ఈ ఫోరంలో సభ్యులుగా చేర్చుకోవాలని ఆయన సూచించారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి, మహబూబ్‌నగర్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు మీ అందరి తోడ్పాటు ఎల్లప్పుడూ అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు జగపతి రావు, ఉపాధ్యక్షులు రాజు సింహుడు, కార్యదర్శి ఎన్.నాగభూషణం సభ్యులు బాలయ్య, సూర్య నారాయణ, గంగాధర్, జి.నాగభూషణం, బాలకృష్ణ ,రాములు, సరోజమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల వెంకటేష్, గంజి వెంకట్రాములు, ప్రశాంత్, వర్ధ రవి ఎఇ రాఘవినతి, వర్క్ ఇన్స్పెక్టర్ నరహరి పాల్గొన్నారు.



మల్లేష్‌ను సన్మానిస్తున్న టీఎంగౌడ్

## 'సైకిల్‌పై 12జ్యోతిర్లింగాలను

## దర్శించుకున్న మల్లేష్‌కు సన్మానం

**భూత్పూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** అనితర సాధ్యమైన దేశంలోని 12జ్యోతిర్లింగాలను ఏడాది కాలంలో సాహసంగా సైకిల్ యాత్ర ద్వారా దర్శించుకుని ఆదివారం భూత్పూర్‌కు చేరుకున్న మహబూబ్‌నగర్‌కు సమీపంలోని బోయపల్లి గ్రామానికి చెందిన మల్లేష్‌ను భూత్పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టిమురళీధర్‌గౌడ్ శాలువలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి న అభినందించారు.మల్లేష్ సైకిల్‌పై మన దేశంలోని 11జ్యోతిర్లింగాలతో పాటు నేపాల్‌లో కొలువుధీరిన కేదార్‌నాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకుని రికార్డు సృష్టించాడు. మల్లేష్ సైకిల్‌పై తన సాహస యాత్రను గతేడాది అక్టోబర్ 17న ఆరంభించి ఏడాది కాలంలో 13రాష్ట్రాలు,నేపాల్ దేశాన్ని సైకిల్‌పై ద్వాదశ జ్యోతిర్లింగాలతో నాలుగు చార్‌ధామ్‌లను దర్శించుకున్నాడు.సైకిల్‌పై 16వేల 428కిలోమీటర్లు ప్రయాణించి రికార్డు సృష్టించాడు.మల్లేష్ సైకిల్ సాహస యాత్రను పలువురు ప్రశంసించారు.సైకిల్ సాహస వీరుడిని బీఆర్ఎస్ నేత మురళీధర్‌గౌడ్‌తో పాటు నాయకులు వడ్ల బ్రహ్మయ్య,వెంకటనారాయణ,బజారు పరుశురాం,మల్లేష్,శేఖర్ తదితరులు సన్మానించి అభినందించారు.

# కార్పొరేషన్ సబ్సిడీ రుణాల పథకం అమలు అయ్యేనా..?

### రుణాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత

**మహబూబ్‌నగర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేస్తామని గత కొన్ని సంవత్సరాలనుండి ప్రభుత్వాలు చెప్పుకొస్తున్నాయి. దీనిలో భాగంగా ఎస్సీ బీసీ కార్పొరేషన్, తదితర కార్పొరేషన్ల పేరిట దరఖాస్తులను ఆహ్వానించి గ్రామాలలో మండల పరిషత్ కార్యాలయాలకు ఆన్లైన్ చేసిన తర్వాత అందచేయాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేర నిరుద్యోగ మరియు వెనకబడిన తరగతుల దళిత యువత ఎన్నో ఆశలు పెంచుకొని దరఖాస్తులు ఆన్లైన్ చేసి, మండల పరిషత్ కార్యాలయాలకు అందజేశారు. అయితే ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో బ్యాంకులు ఇవ్వడానికి రుణాలు ఇవ్వడాన్ని పెండింగ్లో పెట్టింది. ఆ తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ వర్గాల నుంచి దరఖాస్తులను ఆహ్వానించి వాటిని స్వీకరించారు. ఇలా మొత్తం అన్ని కార్పొరేషన్ నుంచి దరఖాస్తులు స్థానిక సంస్థల ద్వారా బ్యాంకులకు చేరాయి గాని రుణాల మంజూరుకు నోచుకోక బ్యాంకుల వద్ద దరఖాస్తులు ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ల అధికారులను ఆరా తీస్తే సబ్సిడీ విషయంలో కార్పొరేషన్ల విషయంలో కొంతమేర తేడా ఉండడంతో రుణాల ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేసిందని, త్వరలోనే ప్రభుత్వ నుంచి అనుమతి వస్తుందని చెబుతున్నట్లు సమాచారం.

అప్పులు చేసి వడ్డీల భారంతో బోరుమంటున్న అర్జీదారులు...

టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎస్సీ కార్పొరేషన్‌లో ఫోర్ వీలర్ కార్ల లోన్లను రద్దు చేయడంతో దళితుల అభ్యున్నతికి పెద్ద దెబ్బే పడింది. చాలామంది ఎస్సీ యువత డ్రైవింగ్ ఫీల్డ్ లో ఉండి ఉపాధి చేసుకోవాలని ఉన్న యువకులకు కారులోన్ రద్దు చేయడంతో చాలామంది యువత నిరాశకు గురయ్యారు. అప్పుడు ఉన్న టిఆర్ఎస్ మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరల మనకి మంచి రోజులు వచ్చాయని నిరుద్యోగ యువత చాలామంది భావిస్తున్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రుణాలకు బదులు కులాల పేరిట సంవత్సరానికి కొంత సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాలో వేస్తూ వచ్చారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 50 శాతం సబ్సిడీతో బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామని, ఈ సొమ్ముతో చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని నిరుద్యోగ యువత ఉపాధి పొందుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆర్భాటం ఘనం ఆచరణ శూన్యం అన్నట్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని నిరుద్యోగ యువత వాపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ గవర్నమెంట్ పేద మధ్యతరగతి నిరుద్యోగ యువకులను దృష్టిలో పెట్టుకొని మళ్లీ రుణాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీలను మంజూరు చేయాలని సంవత్సరాలుగా కాలయాపన చేయకుండా వీలైతే సంవత్సరం లోపు సబ్సిడీలను మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు కూడా ఈ రుణాలపై ఆశలు పెంచుకుని దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం, అధికారులు ప్రకటించిన లక్ష్యాలకు పదింతలకు పైగా దరఖాస్తులు వచ్చి పడ్డాయి. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లినట్లు అయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్సిడీ రుణాల విషయమై త్వరితగతిని నిర్ణయం తీసుకుంటే తమ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని రుణాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మున్నూరు కాపు గ్రామ కమిటీ ఎన్నిక



మున్నూరు గ్రామ కమిటిని ఎన్నుకున్న దృశ్యం

**నర్వ, అక్టోబరు 19 ప్రభాతవార్త:**నర్వ మండల పరిధిలోని యాంకి, బేక్కర్ పల్లి గ్రామాల మున్నూరు కాపు నూతన కమిటీని జిల్లా నాయకు లు రాజారెడ్డి అధ్యక్షతన మండల అధ్యక్షుడు పోతిరెడ్డి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మున్నూరు కాపు యాంకి గ్రామ గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, అధ్యక్షుడుగా దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోకలి ఆనంద్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, వెంకటన్న, కోశాధికారి చిన్న హన్మంత్, సహా కోశాధికారి మల్లా రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, టి. రాంరెడ్డి తో పాటు బేక్కర్ పల్లి గ్రామ గౌరవ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సి రెడ్డి, కోశాధికారి రాంరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రాజేందర్ రెడ్డి,సలహాదరులు చిట్యాల వెంకటన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దామోదర్ రెడ్డి ,జగన్ మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పని చేస్తామన్నారు. మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని కమిటీ లో ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు ఎం.రాంరెడ్డి, పి.జనార్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కుర్మా రెడ్డి, అయ్యపు రెడ్డి, ఆనంద్, మండల సోషల్ మీడియా కన్వీనర్ రైసూర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామల అధ్యక్షులు పోతిరెడ్డి శరత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మరాఠి శేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, కర్ర గోపాల్ రెడ్డి, వివిధ గ్రామాల మున్నూరు కాపు కులస్తులు శ్రీనివాస్ రెడ్డి జనార్ధన్, నారాయణ, ఆనంద్ రెడ్డి, మల్లా రెడ్డి, బాల్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక దేవాలయం గర్భగుడి నిర్మాణానికి శ్రీకారం

**నారాయణ పేట, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వల్లంపల్లి రోడ్డులో వినాయక దేవాలయం గర్భగుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ డా.రాజ్‌కుమార్‌రెడ్డి శిల్పి శ్రీకాంత్ రాజ్‌కు రూ.11,000 అడ్వాన్స్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమం డా కాకర్ల భీమయ్య కోరిక మేరకు చేపట్టబడింది. శిల్పి శ్రీకాంత్ రాజ్ ప్రతిభను ఫౌండేషన్ సభ్యులు ప్రశంసించారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తవాలని ఆకాంక్షించారు.

## చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి

**ఊట్కూర్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** చీకటిని పారదోలీ వెలుగును నింపే దివ్యమైన రోజు దీపావళి అని తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు బిజ్వార్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం దీపావళి పర్వదినం సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఆశ్వయుజ అమావాస్య రోజున జరుపుకునే ఈ విశిష్ట పండుగ అజ్ఞానం, దారిద్రం, భయం, నిరాశ, కాంతిహీనత వంటి చెడులను పారదోలే ఆధ్యాత్మిక ఉత్సవమని అన్నారు. దీపావళి రోజున వెలిగించే దీపాలు చెడునంతటిని పోగొడతాయని నమ్మకం ఉందని, మహాలక్ష్మి జ్యోతి తేజస్సుతో విరాజిల్లుతూ ఉండటమే ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. నువ్వుల నూనె, ఆవు నేతితో ప్రమిదలను వెలిగించడం వెనుక ధార్మిక ప్రాధాన్యం ఉందని చెప్పారు. దీపావళి పితృదేవతల ఆరాధనకు, లక్ష్మీదేవి పూజకు సంబంధించిన పర్వదినమని, దీపావళి తర్వాత కార్తీకమాసంలో ఇళ్లలో, ఆలయాలలో దీపాలు వెలిగించడం ఆచారంగా కొనసాగుతుందని చెప్పారు. దీపావళి పండుగలో నీతి, బోధతో పాటు సామాజిక ప్రయోజనాలూ దాగి ఉన్నాయని బిజ్వార్ మహేష్ గౌడ్ తెలిపారు. వర్షాకాలం ముగిసిన తరువాత దోమలు, క్రిమికీటకాలను దూరం చేసేందుకు బాణసంచా కాల్చడం ఉపయోగకరమని, అలాగే అగ్నిపట్ల జాగ్రత్త, బాధ్యతను నేర్పే పండుగ ఇదని వివరించారు.సామాజిక ప్రయోజనాల సమాహారమే దీపా వళి పర్వదినమని, పురాణాల ప్రకారం సత్యభామ లక్ష్మీపూజలతో పాటు దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చిన విశేషం ఈ పండుగకు ప్రాధాన్యాన్ని చాటుతుందని తెలిపారు.



సూర్యప్రకాష్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## గాయపడిన సూర్య ప్రకాష్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

**నారాయణ పేట, అక్టోబరు 19ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా మరికల్ మండల నాయకుడు ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సూర్య ప్రకాష్‌ని ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి మహబూబ్‌నగర్‌లోని నేహా షైన్ హాస్పిటల్‌లో పరామర్శించారు. గాయాల పరిస్థితిని వైద్యుల నుండి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సూర్య ప్రకాష్‌కి అన్ని విధాల సహాయం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



కరాటే విద్యార్థులతో ఎస్సై లెనిన్

## అమ్మాయిలకు ఆత్మ రక్షణ అవసరం

**బాలానగర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం షాటో కాన్ కరాటే ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎస్సై లెనిన్ మాట్లాడుతూ కరాటే నేర్చుకుంటే వ్యాయామం ఉపయోగపడుతుందని, బాలికలు తమ ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. నేటి సమాజంలో కరాటే చాలా ముఖ్యమన్నారు. ఆత్మరక్షణతోనే మనిషి మనుగడకు భద్రత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, వీణ, నవీన్, ఆశోక్, ప్రభు లింగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల కనీస వేతనం రూ.18వేలకు పెంచాలి

### పియం ప్రీ ప్రైమరీ విద్యను అంగన్‌వాడీలకే అప్ప చెప్పాలి

### అంగన్‌వాడి యూనియన్ రాష్ట్ర నాయకురాలు శారద

**మక్తల్ టౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా రెండవ మహాసభలు ఘనంగా ప్రారంభమైనాయి మక్తల్ పట్టణ కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ఎస్ఆర్ఎం ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు.ఈ సభలో ముఖ్య వక్తగా హాజరైన రాష్ట్ర నాయకురాలు శారద ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీలకు అనేక ఆన్లైన్ పనులు అప్పజెప్తా ఉన్నాయని అయితే ఆన్లైన్లో పనులు చేసేందుకు మొబైల్ ఫోన్లు సహకరించడం లేదని, పాత ఫోన్లు పని చేయడం లేదని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వలన అంగన్వాడి కేంద్రాల ఉనికికే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలకే అప్పుచెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు ప్రసంగించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజు ఈ మధ్యకాలంలో మరణించిన అంగన్‌వాడీ టీచర్లకు వెలుపలకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా మహాసభ నిమిషం పాటు లేచి మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి జోషి ప్రసంగించారు ఈసభలకు అధ్యక్షత యూనియన్ జిల్లాఅధ్యక్షులు శశికళ అధ్యక్షత వహించగా,ఈ మహాసభకు మంజుల, భారతి ,అధ్యక్షత వర్గంగా వ్యవహరించారు.ఈ మహాసభలలో యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల నాయకులు నాగ జ్యోతి, కవిత, భారతి ,విజయలక్ష్మి, చంద్రకళ, రాధిక రామ్‌లింగమ్మ తదితరులతో పాటు మక్తల్, మద్దూర్, నారాయణపేట ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్‌లు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు




మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

## మైనంపల్లి హన్మంతరావు కలిసిన టి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బృందం



హైద్రాబాద్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసిన టి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బాధ్యులు తదితరులు

**నర్సాపూర్,అక్టోబర్ 19 , ప్రభాతవార్త:** మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో విలీనం చేయాలని, అదేవిధంగా జిల్లా కేంద్రంలో పి ఆర్ టి యు టీఎస్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా బృందం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఆదివారం పి ఆర్ టి యు టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు మేడి సతీష్ రావు, సామ్యా నాయక్, గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బృందం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సిరిసిల్ల జోన్లో ఉండటంవల్ల జిల్లాలోని విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగుల పదోన్నతులలో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నర్సాపూర్ ప్రచార సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్లో కలుపుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ హామీ మేరకు మెదక్ జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని వారు కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు పెండింగులో ఉన్న బిల్లులను త్వరగా మంజూరు చేయాలని వివిధ రకాల ఉపాధ్యాయ సమస్యలను, జిల్లా కేంద్రంలో పి ఆర్ టి యు టీఎస్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు దృష్టికి తెచ్చి వినతి పత్రం ఇచ్చారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు వినతి చేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా సభ్యుల బృందం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో

### 21న అమావాస్య అన్న సమర్పణ కార్యక్రమం



హనుమాన్ ఆలయంలో పూజలందుకుంటున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి

**నర్సాపూర్,అక్టోబర్ 19, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 21న మంగళవారం అమావాస్య రోజున అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి హరి ప్రసాద్ శర్మ, ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రతి నెల అమావాస్య రోజున శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయంలో అన్నదాతల సహకారంతో అమావాస్య అన్నప్రసాద సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 21వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాద సమర్పణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి పంచామృతాభిషేకం సింధూర లేపనం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు నైవేద్య సమర్పణ చేసినానంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఈ నెల అమావాస్య అన్న ప్రసాద్ సమర్పణ దాతలు గ్లాండ్ ఫామ్ అల్లిపూర్ ఏ కె అనంత కుమార్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో విచ్చేసి సేవా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదించిన మహా ప్రసాదం అన్న ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్ లు కోరారు

## బిసి బంద్ పట్ల ఉద్యోగుల సంఘం హర్షం



**నర్సాపూర్,అక్టోబర్ 19 , ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ బిసి బంద్ కు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయడం పట్ల నర్సాపూర్ డివిజన్ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కే శేషాచారి తో పాటు బీసీ ఉద్యోగ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ లో నర్సాపూర్ డివిజన్ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. శేషచారి మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే స్థానిక సంస్థల్లోనే కాకుండా విద్య ఉద్యోగ అవకాశాలలో, చట్ట సభలలో శాసనసభలలో ఉద్యోగ ప్రమోషన్లలో వెనుకబడిన జాతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ మేరకు కచ్చితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల కోసం ఎలాంటి లోటు పాట్లు లేని ఆమోదయోగ్యమైన చట్టం తేవాలని కోరారు. ఈ బిసి బంద్ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ డివిజన్ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శేష చారి తో పాటు జిల్లా బాధ్యులు నరేందర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి కృష్ణ, డివిజన్ ఉపాధ్యక్షులు పందరిపాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి లేదు

**జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిసోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 20న సోమవారంప్రభుత్వ సెలవు దినం సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్‌కు ఎవరు రావొద్దని తెలిపారు.

# పల్లె ప్రగతికి ఎమ్మెల్యే చేయూత

### ధర్మతండాలో రహదారి పనులు ప్రారంభం

**నందిగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాకు వెళ్లే రహదారి మరమ్మత్తు పనులకు మాజీ వార్డ్ సభ్యుడు సుక్యానాయక్ ఆదివారం శ్రీకారం చుట్టారు. సంఘీగూడ రహదారి నుండి ధర్మ తండాకు వచ్చే రహదారి గోతులమయమై వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఈ దుస్థితిపై షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారంతో రహదారి గోతులను పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టారు.



ధర్మతండాలో రహదారి మరమ్మత్తుపనులు ప్రారంభమైన దృశ్యం

# కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా చేయాలి

### మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తరలించరాదు

### శ్రీవెంకటేశ్వర దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ



కొడంగల్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొడంగల్,అక్టోబరు 19ప్రభాతవార్త :** మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తరలించి కొడంగల్‌కు అన్యాయం చేయరాదంటూ కెడిపి,జేఏసీ అద్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కెడిపి,జేఏసీ కన్వీనర్ కొట్రికె లక్ష్మీనారాయణగుప్త,కోకన్వీనర్లు గంటి సురేష్ కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,రమేష్‌బాబు,ఎస్.ఎం.గౌసన్ తదితరులు మాట్లాడుతూ మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.అన్ని అర్హతలు ఉన్న కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా చేయాలని వారు డిమాండ్ చేశారు.కొడంగల్‌లో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాల,సమీకృత గురురుకులాల తరలింపును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల ఏర్పాటుతో కొడంగల్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతో ఆశతో ఉంటే తరలింపుతో నిరాశకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెడిపి సభ్యులు అనంద్‌లాహోటి,నందారం రాజేందర్, పవన్‌లాహోటి, సూర్యానాయక్,శీకర్,రవినాయక్,భీమ్‌రాజ్,ఎర్రన్‌పల్లి వెంకటయ్య,ప్రవీణ్,శివకుమార్, కిషన్‌సింగ్ ,పకీరప్ప, శ్రీనివాస్ ,దేవరాజ్,అరవింద్,పాండ్యానాయక్,శేఖర్ పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ సేవలు

### చల్లంపల్లి గ్రామంలో విజయవంతమైన మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు

**కడ్తాల్, అక్టోబర్ 19, ప్రభాత వార్త :** పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష ్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు కొనసాగుతున్నాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కడ్తాల మండలం చల్లంపల్లి గ్రామంలోఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన (ఐదవ) ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నిపుణులైన వైద్యుల చేత వైద్య శిబిరంలో పరీక్షి ంచి రిపోర్టు ఆధారంగా అవసరమైన వారికి ఉచితంగా ఆర్గానిక్ కిడ్స్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే మా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలతో ప్రతి కుటుంబానికి అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు.

చల్లంపల్లి గ్రామంలో మా ఐదవ క్యాపు ఉచిత పరీక్షలో దాదాపు 300 మంది వరకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించామని, అలాగే నిపుణులైన వైద్య బృందంతో వారికి తగిన సలహాలు సూచనలు అందిస్తూ వారికి ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేశామని, ఇంత పెద్ద ఎత్తున క్యాంప్



పేద ప్రజల ఆరోగ్యమే లక్ష ్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్

సేవలు వినియోగించుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, చల్లా మాధవ రెడ్డి, గోసుల తిరుపతి రెడ్డి, పర్వతాలుయాదవ్, నాయిని నరేందర్, చల్లా అమర్నాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు , మాలే శ్రీశైలం గౌడ్, గడ్డం వెంకటేష్, మర్ల శ్రీశైలం యాదవ్, పోతుగంటి అశోక్, మాలే రాములు గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం సిబ్బందికి రూ.40 వేలు వేతనాలు అందజేత

### త్రిబుల్‌ఆర్ బ్రదర్స్ ఔదార్యం..!

**నందిగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త త్రిబుల్ ఆర్ బ్రదర్స్ రేగొండ రవీందర్ రెడ్డి శనివారం హనుమాన్ దేవాలయ పురోహితులు, సేవకులకు అక్టోబర్ నెల వేతనాన్ని షాద్నగర్ మాజీ ఏఎంసీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి గారికి రూ.40 వేలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి సేవలను అభినందిస్తూ శాలువవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్రెడ్డి, ధారలింగం, ఎదిరే శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



హనుమాన్ దేవాలయ పురోహితుల, సేవకుల వేతనం అందజేస్తున్న ఆర్ రవీందర్ రెడ్డి

# అన్ని దానాలలో అన్నదానం మహాదానం

### ..టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

**పెద్దేముల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** అన్ని దానాలలో అన్నదానం మహాదానమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారా సింగ్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం రేగొండి గ్రామంలో నిర్వహించిన మైసమ్మ దేవాలయ వార్షికోత్సవాలకు ఆయన హజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ శాఖమొల్ల శివకుమార్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవచింతన కలిగియుండాలని అన్నారు. భగవంతుడ్ని నమ్మిన ప్రతిఒక్కరికి కష్టాలు దూరమై సుఖాలు ప్రాప్తిస్తాయని అన్నారు. దేవాలయ వార్షికోత్సవాలలో శివకుమార్ అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. సమాజసేవకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, గంగసారం హర్షవర్ధన్‌రెడ్డి, ఇందూరు మహేష్, కొండాపూర్, చైతన్యనగర్



మాట్లాడుతున్న ధారాసింగ్

మాజీ సర్పంచులు కొమిరె చంద్రయ్య, అంజిలయ్య, సీనియర్ నాయకులు కోనేరు మానెయ్య, పుల్లమొల్ల బందెప్ప, పాపయ్య, మహదేవి, జంగాల లింగేష్, కూర మల్లేష్, అశోక్ కుమార్, కొలుకుంద వెంకటయ్య, కూర యాదయ్య, డీలర్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంటలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత దుస్తుల పంపిణీ

### జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

**శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తూంకుంట మున్సిపాల్టీ పారిశుద్య కార్మికులకు ఉచితంగా బట్టలను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన పారిశుద్య కార్మికులకు ఉచితంగ బట్టలను పంపిణీ చేశారు. ప్రజాసేవలో ముందుంటున్న తోటకూర వజ్రేశ్‌యాదవ్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని తూంకుంట మున్సిపాల్టీకి చెందిన సుమారు 150మంది పారిశుద్య కార్మికులకు బట్టలను పంపిణీ చేసినట్లు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ శ్రీసీతారామ ఆలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, ధర్మకర్త జి.హరికృష్ణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గట్టు ప్రదీప్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పి.సాయిమనీష్, మణి తేజ, తదితరులు పాల్గొన్నారు.

**..దేవరయాంజాల్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరం..**

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య



తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్య కార్మికులకు ఉచితంగ దుస్తులను పంపిణీ చేసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకుల దృశ్యం

శిబిరం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, దేవరయాంజాల్ రామాలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, డాక్టర్లు శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. గుండ్లపోచంపల్లి శ్రీమేరు హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్లు జి.నరేశ్, ఎల్ ధీరజ్, తేజస్విని, సిబ్బంది కె.అవినాష్, పిలిప్స్ జార్జ్ బి.రమేశ్, వి.శ్రీకాంత్, పి.సారిక, బి.శ్యామల, రోమనికోచ్, మోనికా హజోంజ్‌లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 95మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగ మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్ గౌడ్, ధర్మకర్త వి.మురళిగౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ యాదవ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, నాయకులు ఎం.సాయి కుమార్, పి.సాయి మనీష్, పి.మణ తేజ్, పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న బిజెపి నేతలు



**ములుగు, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** అక్రమంగా కంటైనర్‌లో గోవులను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదివారం పట్టుకున్నారు. ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా నుండి హైద్రాబాద్‌కు 150గోవులను కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తుండగా విషయం తెలుసుకున్న ములుగు మండల బిజెపి అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో గో రక్షక్ దళ్, భజరంగ్‌దళ్, బిజెపి కార్యకర్తలు వంటిమామిడి వద్ద కంటైనర్‌ను అడ్డుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న గోవులను ములుగు పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో గోవులను యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గోశాలకు తరలించారు.

## దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**–ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ సుల్తాన ఉమర్**

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** మానవ జీవితంలో చీకటి అనే అజ్ఞానం తొలగించి జ్ఞానము అనే వెలుతురు నింపేది దీపావళి పండుగ అని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. దీపావళి పండుగను పిల్లలు, యువతులు, కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. పండుగ రోజున బాణాసంచా కాల్చడం జరుగుతుందని, బాణాసంచా కాల్చే సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## వడ్డీలేని రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి




కిదుమత్ బ్యాంక్ సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ సైదా నాయక్

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: పట్టణంలోని** కిద్మత్ బ్యాంక్ చిరు వ్యాపారులకు అందిస్తున్న వడ్డీలేని రుణాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఎస్‌పి సైదా నాయక్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మహంకాల్ ఫంక్షన్ హాల్‌లోఏర్పాటు చేసిన కిద్మత్ బ్యాంక్ జనరల్ బాడి సమావేశంలో డిఎస్‌పి పాల్గొని ఖాతాదారులకు పలు సూచనలు చేశారు. బ్యాంక్ నుంచి రుణాలు అందుకున్న వారు క్రమం తప్పకుండా రుణాలను తిరిగి చెల్లిస్తూ బ్యాంక్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాల్సి ఉంటుందన్నారు. బ్యాంక్‌లో డిపాజిట్ చేసిన ఖాతాదారులకు సరైన సమయంలో తిరిగి చెల్లించాలని బ్యాంక్ దారులకు సూచించారు. బ్యాంక్ ఎండి ఇక్బాలన హుస్సేన్ మాట్లాడుతూ తమ కిద్మత్ బ్యాంక్ 6500 మంది ఖాతాదారులతో 15 కోట్ల టర్నోవర్‌తో నడుస్తోందని గుర్తు చేశారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు. సమావేశంలో ఇక్బాల్ మోయుద్దిన్ ముంతాజన, రఫీయోద్దిన్, ఎండి నసీరుద్దీన్, ఆయూబ్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## పెంటప్ప పార్థీవ దేహానికి నరోత్తం నివాళులు



న్యాల్‌కల్, అక్టోబరు 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని చాల్కి గ్రామ మాజీ సర్పంచ్ రాజేష్ తండ్రి పెంటమ్మ మృతి చెందినట్లు తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం చాల్కి గ్రామానికి చేరుకుని పెంటప్ప పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. నరోత్తంవెంటమాజీ సర్పంచ్ స్వామిదాస్, చంద్రశేఖర్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, అజంపటేల్,రియాజుద్దీన్, అమృత్, ప్రేమ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీ విజేత జట్టుకు బహుమతులు



**పుల్‌కల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముద్దాయిపేట గ్రామంలో ఉమ్మడి పుల్‌కల్ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను యంగర్స్ యూత్ ముద్దాయిపేట ఆధ్వర్యంలో నిర్వమించారు. క్రీడా పోటీల్లో 12 జట్లు తలపడగా ఫైనల్‌లో ముద్దాయిపేట, అంగడిపేట జట్లు తలపడగా అంగడిపేట జట్టుపై ముద్దాయిపేట జట్లు గెలుపొందింది. విజేత జట్టుకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ముద్దాయిపేట మాజీ సర్పంచ్ మాచర్ల విజయ్‌కుమార్ బహుమతిని, కప్పును అందచేసి జట్టు క్రీడాకారులు అరవింద్, విజయ్, సౌజన్, సంగమేష్, స్వరూప్, క్రిష్ణలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామయువకులుదత్తాత్రేయ, దుర్గేష్, మల్లేశం, బిక్షపతి, వీరేశం,మన్మద్‌నరహరి, విశ్వనాథం, అంజయ్య, సత్యనారాయణలు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.


చౌటకూరు సిఎస్ఐ చర్చిలో యూత్ సండే ప్రత్యేక ప్రార్థనల దృశ్యం

## సిఎస్ఐ చర్చిలో యూత్ సండే ప్రత్యేక ప్రార్థనలు

**చౌటకూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం యూత్ సండేను పుర స్కరించుకుని ప్రెస్బిటర్ ఇంచార్జి గురువులు రెవ యం రవికుమార్ సుధర్మ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. క్రియారూపక పరిచర్యలో క్రీస్తుతో యువత అనే అంశంపై మానస గారు దేవుని వాక్యాన్ని బోధించారు. ఈ సందర్భంగా యూత్ నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆరాధనకు వచ్చిన యత్ సభ్యులకు భోజ నాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాస్టరేట్ సెక్రటరీ కె గాబ్రియేలు, ట్రెజరర్ బి మాణిక్యం, సంఘం పెద్దలు బి దేవయ్య, పోచయ్య, మత్తయ్య, దావీదు, చర్చి స్టువర్ట్ డి ప్రేమ్‌కుమార్, కమిటి సభ్యులు జి కరుణాకర్, బి ప్రభుకిరణ్, బి పురుషోత్తం, డి శివకుమార్, లోకల్ యూత్ సెక్రటరీ బి చక్రపాణి, యూత్ సభ్యులు డి అశోక్, ప్రసన్న, నవీన్, సుకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాలపై యువకుల ఆసక్తి

**మనూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** పెద్దల నానుడి అయిన ఆరోగ్యమే మహాభాగ్యంపై యువకులు ఆసక్తి కనబరుస్తున్నారు. తెల్లవారు ఏ మారుమూల గ్రామాన్ని సందర్శించినా యువకులు వాకింగ్ చేస్తూ, విశాల ప్రదేశాల్లో యోగ ఆసనాలు వేస్తూ యువకులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద కనబరుస్తున్న దృశ్యాలు మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని బెల్లాపూర్, దోసపల్లి, బాదల్‌గావ్, పుల్‌కుర్తి, దవ్వూర్, మైకోడ్ తదితర గ్రామాల్లో కానవస్తున్నాయి. కలుషితమైన ఆహారాన్ని తీసుకోవాల్సి వస్తుండటంతో చిన్న పెద్ద తేడా లేకుండా అనారోగ్యాలకు (బిపి, షుగర్, మోకాళ్ల నొప్పులు లాంటివి) గురవుతుండటంతో నిత్యం ఉదయం విధిగా వాకింగ్ చేయాలని, సాయంత్రం వీలయితే చేయాలన్న ఆలోచనలో యువత ఉన్నారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మండల కేంద్రమైన మనూర్ శివారులోని 161వ జాతీయ రహదారిపై వందల సంఖ్యలో యువకులు వాకింగ్, జాగింగ్, యోగాసనాలు వేస్తూ కానవస్తున్నారు.


మనూర్‌లో తెల్లవారు జాము యోగ ఆసనాలు వే స్తున్న

### శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన నగేష్ శెట్కార్

**మనూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్ గ్రామానికి చెందిన మార్పలి శివారెడ్డి అనా రోగ్యంతో అనంత లోకా లకు చేరిపోయినట్లు తెలు సుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష కుమార్ శెట్కార్ ఆదివారం గ్రామానికి చెరుకుని శివా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుం బానికి అండగా ఉంటామరి కుటుంబ సభ్యులకు నగేష్ శెట్కార్ భరోసా కల్పించారు. నగేష్ శెట్కార్ వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారి, మాజీ సర్పంచ్ అంజయ్య, సంజీవ్‌కుమార్, సతీష్, మోహన్‌రెడ్డి, ధర్మారెడ్డి, కొండల్‌రెడ్డి, సంగమేష్ తదితరులు ఉన్నారు.


శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నగేష్‌కుమార్ శెట్కార్

### మృతురాలు విద్యార్థిని కుటుంబానికి హరీష్‌రావు పరామర్శ

**కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ కుకునూరుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లం ఐలయ్య కూతురు, 8వ తరగతి విద్యార్థి మేఘన ప్రమాదవశాతు రోడ్డు ప్రమాదం జరిగి చికిత్స పొందుతు గత రెండు రోజులు క్రితం మృతి చెందింది. విషయంన తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అదివారం ఐలయ్యను కుకునూరుపల్లికి వచ్చి పరామర్శించి ఓదార్చురు, ధైర్యంగా ఉండాలని సూచించారు. అయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అయన వెంట స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రైతు బందు సమితి రాష్ట్ర నాచకులు దేవి రవీందర్. మాజీ సర్పంచులు బచ్చలి మహిపాల్, కిరణ్ కుమర్‌చారి, కొండపాక పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, అనంతుల నరేందర్, కాన్గుల కర్ణాకర్, భూమలు గౌడ్, ఈగ స్వామి, కంకనాల మల్లేశం, దేవి నర్సింలు, పిస్క అమర్, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తితోనే మానవాళికి ముక్తి

### పంచగమ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ కాశీనాథ్ బాబా

**నారాయణఖేడ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** భక్తితోనే మానవాళికి ముక్తి లభిస్తుందని పంచగామ నాగేశ్వర దేవాలయం ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీ కాశీనాథ్ బాబా పేర్కొన్నారు. ఆదివారం మాస శివరాత్రి పురస్కరించుకొని పంచవటి నాగేశ్వర దేవాలయం ఆవరణలో నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు. ప్రతి ఒక్కరు కూడా చెడు అలవాట్లు విడనాడి మంచి మార్గం వైపు జీతాన్ని కొనసాగించి జీవితం సాగించాలన్నారు. ప్రతి ఒక్కరు కొంత సమయం భక్తి . భజన లాంటి కార్యక్రమాలకు కేటాయించాలన్నారు. ప్రతి ఒక్కరు తోటి సమాజానికి ఎంతోకొంత సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మహారాజ్. మల్లయ్య స్వామి. పరిసరాల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీఠాధిపతి శ్రీశ్రీ కాశీనాథ్‌బాబా

## టపాసుల దుకాణాలను పరిశీలించిన ఫైర్ అధికారులు


సదాశివపేటలో టపాసుల దుకాణాలను పరిశీలిస్తున్న ఫైర్ అధికారి బిక్షపతి

**సదాశివపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** టపాసులు దుకాణాలను ఫైర్ ఆఫీసర్ బిక్షపతి ఆదివారం నాడు పరిశీలించారు. టపాసుల దుకాణాలలో గోదాములలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున ప్రాణహాని జరుగుతుందని అందువలన దుకాణదారులు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఫైర్ ఆఫీసర్ బిక్షపతి అన్నారు. కరెంటు సంబంధించి లూస్ కలెక్షన్ ఉండకుండా చూసుకోవాలని కొనుగోలుదారులు దగ్గరగా ఉండి సిగరెట్ వెలిగించి అగ్గిపుల్లలు పడివేసే అవకాశం ఉన్నందున వారిని గమనిస్తూ ఉండాలని ఆయన అన్నారు. గత సంవత్సరం సదాశివపేటలోని శంభు లింగేశ్వర మందిరం వద్ద గల ఖాళీ స్థలంలో 12 తాత్కాలిక ఫైర్ వర్క్ షాపులకు అనుమతించామని ఈ సంవత్సరం 18 షాపులకు అనుమతించామని సంబంధిత స్థల ఆఫీసర్ పూజారి బసవరాజ్ అన్నారు. ఫైర్ సేఫ్టీ అధికారులు సూచించిన నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోబడునని వారు అన్నారు. ఫైర్ ఆఫీసర్ బిక్షపతి వెంట ఫైర్ మాన్ అశ్వత్ ఉన్నారు.

## కేతకి ఆలయానికి విరాళంగా ఎకరం భూమి

### -దాతను సన్మానించిన ఆలయ కమిటి

**ఝరాసంగం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి కర్నాటక రాష్ట్రం బీదర్ జిల్లా హుమ్నాపూర్ గ్రామానికి చిద్రి దత్తుకుమార్ ఒక ఎకరం 1 గుంట భూమిని విరాళంగా అందచేశారు. ఆలయానికి ఎదురుగా సర్వే నంబర్ 12ఆ, 8లో 1 ఎకరం 1 గుంట విస్తీర్ణంలో ఉన్న భూమిని కర్ణాటక మాజీ మంత్రి రాజశేఖర్ పాటిల్ సమక్షంలో ఆలయ కమిటికి సంబంధిత భూమి పాత్రాలు అందచేశారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దాతకు, మాజీ మంత్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, ఆలయ ఈఓ శివరుద్రప్ప, పి హన్మంత్‌రావు పాటిల్, ఆలయ ధర్మ కర్తలు కె మల్లికార్జున్, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ కేతకి ఆలయానికి భూమిని విరాళంగా అందచేస్తున్న కర్ణాటక భక్తులు దత్తుకుమార్

# దేవాలయాల అభివృద్ధికి కృషి

**పెద్దమ్మతల్లి నూతన దేవాలయానికి 1,01,116 విరాళం**
**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**గుమ్మడిదల, అక్టోబర్ 19 ప్రభాత వార్త :** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో నూతనంగా పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంబ మయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 1,01,116 విరాళం ఆదివారం రోజున ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాలు ఆధ్యాత్మికతకు ప్రతీకలు దేవాలయ అభివృద్ధి అంటే గ్రామ అభివృద్ధికే పునాది ప్రతి గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పడితే ప్రజల్లో ఐకమత్యం, సానుకూల దృక్పథం పెరుగుతాయి అని అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, నక్క వెంకటేష్ గౌడ్, బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ చారి, విశాల్ గౌడ్, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, యాదగిరి, కాంతారావు, గోపాల్ , ఆంజనేయులు, యాదిరెడ్డి, మహేష్ సాయి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందిస్తున్న దృశ్యం

# వెంటాడుతున్న విద్యుత్ సమస్యలు

### -పట్టించుకోని విద్యుత్ అధికారులు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ప్రమాదకరంగా మారి ప్రాణాలు హరీ అంటున్నా విద్యుత్ అధికారులకు కనికరం రావడం లేదు. విద్యుత్ సమస్యలు తాండవిస్తున్నా సమస్యల నివారణకు విద్యుత్ అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో అన్నదాతల పరిస్థిఇ ఆగమ్య గోచరంగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు నేల వంక చూస్తున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామ శివారులో రైతులు పంటలను సాగు చేసుకుంటున్న వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ స్థంభాలు వంగిపోవడం, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు నేలను తాకేందుకు సిద్దంగా ఉన్న దృశ్యాలు ప్రజలకు కానవస్తున్నా విద్యుత్ అధికారులకు కనిపించకపోవడం పట్ల అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మోర్గి మోడల పాఠశాల పరిసరాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని శ్యామా నాయక్ తండాలో ఆదివారం కరెంటు షాక్తఓ ఆవు మృతి చెందడంతో ఆవును సాకుతున్న కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. మూగజీవాలు మృత్యువాత పడుతున్నా విద్యుత్ అధికారులకు స్పందన రాకపో వడం సరికాదని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంభాలను, విద్యుత్ వైర్లను సరిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ముక్తాపూర్‌లో విద్యుత్ ప్రమాదంతో మృతి చెందిన ఆవు దృశ్యం

### గజ్వేల్‌లో ఉత్కంఠభరితంగా

## పద్మశాలి సంఘం ఎన్నికలు

### -అధ్యక్షునిగా గెలుపొందిన బొల్లిబత్తుల దేవదాసు

**గజ్వేల్, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని పద్మ శాలి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్ని కలు కొనసాగాయి. మున్సిపల్ పరిధిలోని మొత్తం 1691 మంది ఓటర్లు ఉండగా 1164 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన తలకొక్కుల దుర్గాప్రసాద్‌కు 499 ఓట్లు రాగా బొల్లిబత్తుల దేవదాసుకు 655 ఓట్లు రావడంతో 156 ఓట్ల మెజార్టీతో దేవదాసు అధ్యక్షునిగా గెలుపొందారు. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన తుమ్మ నర్సింలుకు 506 ఓట్లు రాగా కోట కిషోర్‌కు 649 ఓట్లు రావడంతో కిషోర్ 143 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పదవికి గాడిపల్లి విజయ్‌కుమార్ 497 ఓట్లు రాగా గాడిపల్లి ఎల్లంరాజుకు 652 ఓట్లు రావడంతో ఎల్లంరాజు 157 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సహాయ కార్యదర్శి పదవికి పోటీచేసిన సబ్బని నరేష్‌కు 570 ఓట్లు రాగా పాశికంటి శ్రీనివాస్‌కు 582 ఓట్లు రావడంతో పాశికంటి శ్రీనివాస్ 12 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కోశాధికారి పదవికి పోటీచేసిన సూరం లింగంకు 469 ఓట్లు రాగా దేవసాని హనుమాన్‌దాస్‌కు 684 ఓట్లు రావడంతో 215 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల నిర్వాహకులు తలకొక్కుల రాజు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు పద్మశాలి ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బొల్లిబత్తుల దేవదాస్‌కు నియామకపత్రం అందజేస్తున్న తలకొక్కుల రాజు



## ఓం ప్రకాష్‌ను సన్మానించిన చంద్రకాంత్

**నాగల్‌గిద్ద, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఇటీవల డాక్టరేట్ పట్టాను అందుకున్న డాక్టర్ డి ఓం ప్రకాష్‌ను కర్ణాటకలోని బీదర్ పట్ట ణంలో స్థిరపడిన మండలంలోని మోర్గి గ్రామానికి చెందిన కోటలే చంద్రకాంత్ ఆది వారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోటలే పవన్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండల పరిధి కామారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... కామారం గ్రామానికి చెందిన సాలమ్మ (50), తన పొలంలో హార్వెస్టర్ తో వరి కోసి ట్రాక్టర్లు నింపుతున్నారు. ఆ సమయంలో హార్వెస్టర్ డ్రైవర్ స్వామి నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ వెళ్లి సాలమ్మను బలంగా ఢీకొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త సిద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండల పరిధి గవలపల్లి చౌరస్తా వద్ద ఆదివారం నాడు చోటుచేసుకుంది. చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మేకల బెన్ని కుమార్ (58), తోపాటు అతని సోదరుని కుమారుడు దాసరి రిచర్డ్ తో కలిసి శనివారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై చేగుంట వైపునకు వెళ్తున్నారు. గవ్వలపల్లి చౌరస్తా వద్దకు రాగానే అదే క్రమంలో ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనం వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న మేకల బెన్ని కుమారుకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు మేడ్చల్ లోని సంప్రద ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మేకల బెన్ని కుమార్ శనివారం మృతి చెందాడు. దాసరి రిచర్డ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

### మండల బిసి సంఘాల కమిటీ కన్వీనర్‌గా పూలపల్లి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్‌గా పూలపల్లి యాదగిరి యాదవును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్ గా పోగుల రాజు, శ్రీనివాస్, చంద్రం, రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, రాములు, యాదవ్ రాజు, శ్రీనివాస్, వెంకట్ గౌడ్, చంద్రశేఖర్, వడ్ల శ్రీనివాస్, బందరు నాగభూషణం, ప్రవీణ్, శాంతారాం, దర్జీ శివుడు, అక్బర్, బాబు తదితరులను ఎన్నుకున్నారు.


రేజింతల్‌లో జూదరులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## రేజింతల్‌లో జూదరుల అరెస్టు

### -15690 నగదు స్వాధీనం

**న్యాల్‌కల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దోమ సుజిత్ తెలిపారు. ఎస్ఐ సుజిత్ దోమ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన నలుగురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో జూద గృహంపై దాడి జూదరులు తమ కాళ్లకు బుద్దిచెప్పే అవకాశం ఇవ్వకుండా ఆదుపులోకి తీసుకున్నామన్నారు. జూదరల వద్ద 15వేల 690 రూపాయల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ వివరించారు.

## బాధిత కుటుంబానికి నాగేష్ శెట్కార్ పరామర్శ

**నారాయణఖేడ్, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలం సంజీవ్ రావు పేట్ గ్రామానికి చెందిన నారాయణఖేడ్ నియోజికవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని సాయిలు తల్లి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి ఇంటికి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ వెళ్లి గైని సాయిలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో నారాయణఖేడ్ నియోజిక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు, పాండు, మేఘరం, సాయి చరణ్, సంజీవ్ రెడ్డి, కిషన్, నిరుడి భూమయ్య, బేగరి సాయిలు, నిరుడి నాగయ్య, గైని రాములు, నర్సింలు, రాజు, శ్రీకాంత్, బి. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు సామాజిక బాధ్యతతో కార్మికుల పక్షాన నిలబడాలి


### సిఐటియూ మహాసభలలో చుక్కా రాములు

**సదాశివపేట, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** సదాశివపేట పట్టణంలో ఆదివారం నాడు సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలు అట్టహాసంగా నిర్వహించ బడ్డాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటాలు ఉధృతంగా జరుగుతున్నాయ న్నారు. పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భంలో ఈ మహాసభ జరుగుతుందన్నారు. ఈ దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది సమ్మె నిర్వహించడం జరిగింది అన్నారు. కార్మిక హక్కుల సమస్యలపై రాజు లేని పోరాటాలు సిఐటి సంఘం నిర్వహిస్తుంది అని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను చూసుకోని కొడుకుల జీతాల్లో కోత విధిస్తామని సీఎం చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇలాంటి ఆలోచనలు సిఎం బుర్రలో తడుతున్నాయి. తల్లిదండ్రులను పిల్లలు ప్రేమతో చూసుకోవడం మన సంస్కృతిలో సహజం. దీన్ని చట్టపరంగా జీతం కోసమే బలవంతం చేయాలన్న ఆలోచన అసంబద్ధం అని విమర్శించారు. ప్రపంచంలోని సోషలిస్టు దేశాల్లో రిటైర్ అయిన పౌరుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. ఎర్రజెండా నీడలోనడిచే దేశాలలో వృద్ధుల సంరక్షణకు పూర్తి అండదండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి కాపిటలిస్టు దేశాలు కూడా తమ పౌరులకు ప్రోత్సాహకాలు, పెన్షన్ సౌకర్యాలు అందిస్తాయి కాని ఎక్కడా జీతాల కోతలు పెట్టడం వంటి చర్యలు ఉండవు, అని గుర్తుచేశారు. ఇలాంటి ఆలోచనలను ఎవరు ముఖ్యమంత్రికి సూచించారో అర్థం కావడం లేదన్నారు. ఎవరో చెబితే పాలకులకు అవే ఇష్టమైపోతున్నాయి. ఇది విడ్డూరమైన, అర్థరహితమైన ఆలోచన. ప్రజల సమస్యలు, వృద్ధుల బాధ్యతలు ఇవన్నీ సమాజం మరియు ప్రభుత్వ బాధ్యతగానే చూడాలి అని హెచ్చరించారు. అలాగే గత 20 ఏళ్లుగా కనీస వేతనం సవరించలేదని, అదే సమయంలో ధరలు పెరిగిపోతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పటి యాజమాన్యాలు ఇస్తున్న వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదు. కార్మికుల పిల్లల విద్య, వైద్యం, తల్లిదండ్రుల సంరక్షణ వంటి బాధ్యతలు తీవ్రమైన భారమయ్యాయి, అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక వర్గం జీవించాలంటే కనీస వేతనం రూ. 26,000 కంటే తక్కువ ఉండకూడదు. పాలకులకు నిజంగా సామాజిక బాధ్యత ఉంటే కార్మికుల పక్షాన నిలబడి వెంటనే చర్యలు తీసుకోవాలి అని వీరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ సిఐటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేశం, సాయిలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణకుమార్ పాండురంగారెడ్డి, బాగారెడ్డి, మాణిక్యం జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, మహిపాల్, నాగేశ్వరరావు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## లింగాయత్ సమాజ్ పట్టణ అధ్యక్షులుగా రాజశేఖర్ శెట్కార్


పట్టణ లింగాయత్ సమాజ్ అధ్యక్షులుగా ఎన్నికైన రాజశేఖర్ శెట్కార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ లింగాయత్ సమాజ్ నూతన అధ్యక్షులుగా రాజశేఖర్‌శెట్కార్ ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని బసవ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ లింగాయత్ సమాజ్ సభ్యులు పాల్గొని రాజశేఖర్ శెట్కార్‌ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజశేఖర్ శెట్కార్ పట్టణ అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఇది నాల్గవ సారి కావడం గమనార్హం. సమావేశంలో లింగాయత్ సమాజ్ నాయకులు రేకుళ్గి సుభాష్, శివశేఖర్ మడపతి, బసవరాజ్, రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**మర్కుక్, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బ్యాగరి బాలకృష్ణ గత ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, మ్యాకల శ్రీనివాస్, జుట్టు సుధాకర్, సోమ వెంకటేష్, తడూరి మల్లేష్, కొట్టాల మహేష్‌లు ఉన్నారు.

